నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

గురువారం 4 జనవరి 2024
THURSDAY, JANUARY 4, 2024

SANGAREDDY

పేజీలు PAGES : 8



# పదికి సన్నద్ధం

**ప్రభుత్వ బడుల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ కసరత్తు**

- ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు
- గతేడాది మెదక్ జిల్లాకు 13, సిద్దిపేట జిల్లాకు రెండో స్థానం
- మెదక్‌లో పరీక్షలకు హాజరుకానున్న 9,500 మంది విద్యార్థులు
- ఈ నెలలో మొత్తం సిలబస్ పూర్తి చేసేలా చర్యలు
- సిద్దిపేట జిల్లాలో ఎగ్జామ్స్ రాయనున్న 13,987 మంది
- ఇప్పటికే సిలబస్ పూర్తి.. రివిజన్ ప్రారంభం

4



**పదో తరగతి పరీక్షల నిర్వహణపై** మెదక్, సిద్దిపేట జిల్లాల విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు, వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నది. వెనుకబడిన విద్యార్థుల కోసం నవంబర్ 4 నుంచి మార్చి 10 వరకు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నది. ప్రస్తుతం,ఉదయం 8.30 గంటల నుంచి 9.30 వరకు తరగతులు కొనసాగుతుండగా, జనవరి 18 నుంచి సాయంత్రం 4.45 గంటల నుంచి 5.30 గంటల వరకు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రాజెక్టు వర్క్స్, రోజూ వారీ టెస్టులు పెడుతూ స్టూడెంట్స్ నైపుణ్యతా శక్తిని పెంచేందుకు కృషి చేస్తున్నారు. డిసెంబర్ నాటికి 70శాతానికి పైగా సిలబస్ పూర్తవగా, ఈ నెలాఖరు వరకు మొత్తం సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ రెండు వరకు జరుగనున్న ఎగ్జామ్స్ కోసం మెదక్ జిల్లాలో 9500 మంది, సిద్దిపేట జిల్లాలో 13,987 మంది ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారు.

*– మెదక్ మున్సిపాలిటీ/ సిద్దిపేట అర్బన్, జనవరి 3*

## సంగారెడ్డి కలెక్టర్‌గా
# వల్లూరు క్రాంతి


వల్లూరు క్రాంతి

**ప్రస్తుత కలెక్టర్ శరత్ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా బదిలీ**


అనురాధ

- జిల్లా అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు విశేష కృషి
- మెదక్ ఎస్పీగా బాలస్వామి, సిద్దిపేట సీపీగా అనురాధ నియామకం
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
- త్వరలో బాధ్యతలు

8


శరత్


బాలస్వామి

**రాష్ట్ర ప్రభుత్వం బుధవారం పెద్దఎత్తున** ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లను బదిలీ చేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ బదిలీలు చోటుచేసుకున్నాయి. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్‌ను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన స్థానంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా వల్లూరు క్రాంతి నియమితులయ్యారు. ఆమె త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవల మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని బదిలీ కాగా, ఆమె స్థానంలో 2018 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన బాలస్వామిని ప్రభుత్వం మెదక్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా నియమించింది. ఆయన హైదరాబాద్‌లో సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తూ మెదక్‌కు వస్తున్నారు. ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో కామారెడ్డి ఎస్పీ సింధూ మెదక్ ఇన్‌చార్జి ఎస్పీగా కొనసాగుతున్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్‌గా బి.అనురాధ నియమితులయ్యారు. ప్రస్తుతం రాచకొండ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్స్‌లో డిప్యూటీ కమిషనర్‌గా ఆమె విధులు నిర్వహిస్తున్నారు. బదిలీపై సిద్దిపేట పోలీస్ కమిషనర్‌గా ఆమె వస్తున్నారు.

*– సంగారెడ్డి (నమస్తే తెలంగాణ), మెదక్ అర్బన్/సిద్దిపేట అర్బన్/ జనవరి 3*



రాయికోడ్‌లో మహిళ నుంచి ప్రజాపాలన దరఖాస్తు స్వీకరిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

# అర్హులకు సంక్షేమ ఫలాలు

- ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం
- 6వ తేదీలోగా ప్రజాపాలనకు దరఖాస్తు చేసుకోవాలి
- రాయికోడ్ మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- రాయికోడ్‌లో ప్రజాపాలన గ్రామసభకు హాజరు

8

## ఆకుపచ్చ దుబ్బాకగా
# తీర్చిదిద్దుతా!

6

**మల్లన్నసాగర్ ఎల్ 4 కాల్వల పనులపై నిర్లక్ష్యం తగదు**

- కాల్వల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయాలి
- కేసీఆర్ బడిని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- కేసీఆర్ బడిలోడిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి
- అధికారులతో కలిసి కాల్వ పరిశీలన



అచ్చుమాయిపల్లి శివారులో మల్లన్నసాగర్ సబ్ కాల్వల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

**రైతుల సంక్షేమమే లక్ష్యంగా** కేసీఆర్ సర్కారు ఎంతగానో కృషిచేసి మల్లన్నసాగర్ ప్రాజెక్టును నిర్మించిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మల్లన్న సాగర్ కాల్వల నిర్మాణంలో అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. దుబ్బాక మండలం పోతారం, గంభీర్‌పూర్, అచ్చుమాయిపల్లి గ్రామాల మీదుగా నిర్మిస్తున్న మల్లన్నసాగర్ ఎల్4 కాల్వల పనులను బుధవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. మల్లన్నసాగర్ కాల్వల నిర్మాణంలో జాప్యంపై ఎమ్మెల్యే స్పందించారు. మల్లన్నసాగర్ కాల్వల పనులు పూర్తిచేసి ఆకుపచ్చ దుబ్బాకగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కేసీఆర్ బడి భవనంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపడుతామని, ఈ బడిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

*– దుబ్బాక, జనవరి 3*

## బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- కేసీఆర్ కృషితో పంచాయతీలకు సొంత భవనాలు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- శివ్వంపేట మండలం సికింద్లాపూర్‌లో పంచాయతీ భవనం ప్రారంభం
- సర్పంచ్ సుధాకర్‌రెడ్డి చొరవపై ప్రశంసలు
- ఇతర సర్పంచ్‌లు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు

లోపలి పేజీల్లో..